

# మనం

## నల్లగొండ

సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

మంగళవారం । 22 । ఆగస్టు । 2023 । పేజీలు : 7


## ఫోటో జర్నలిస్టులను అభినందించిన కలెక్టర్ కర్ణన్



**నల్గొండ, ఆగస్టు 21( మనం ప్రతినిధి ) :** 184 ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ మరియు ఆంధ్రప్రదేశ్ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ నిర్వహించిన చాయ చిత్ర పోటీ లలో జాతీయ రాష్ట్ర స్థాయిలలో అవార్డులు అందుకున్న ఫోటో జర్నలిస్టులు ఆకాష్ (నమస్తే తెలంగాణ ) ముచ్చర్ల విజయకుమార్ (ఆంధ్ర జ్యోతి ) ముచ్చర్ల శ్రీనివాస్ (ది హాన్స్ ఇండియా ) ఫోటో జర్నలిస్టులను నల్లగొండ జిల్లా కలెక్టర్ కర్ణన్ అభినందించారు.... ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోటో జర్నలిస్టు అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సింగం వెంకటరమణ, ప్రధాన కార్యదర్శి కంది వేణుగోపాల్, సహాయ కార్యదర్శి నగర భాస్కర్, కార్యవర్గ సభ్యులు సందీప్ తదితరులు పాల్గొన్నారు

## లక్కీడ్రా ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు

**- కలెక్టర్ నేతృత్వంలో కొనసాగిన ప్రక్రియ...**

**- పకడ్బందీ ఏర్పాట్లు చేసిన అధికారులు...**

**- ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా కొనసాగిన లక్కీడ్రా...**




**భువనగిరి, ఆగస్టు 21 (మనం న్యూస్):** నూతన మద్యం పాలసీ 2023-2025 సంవత్సరాల కాలపరిమితితో కూడిన లైసెన్సుల జారీ కోసం సోమవారం నాడు భువనగిరి పట్టణంలోని స్థానిక సోమ రాధాకృష్ణ ఫంక్షన్ హాలులో లాటరీ పద్ధతిలో మద్యం దుకాణాల కేటాయింపునకు లక్కీ డ్రా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి నేతృత్వంలో కట్టుదిట్టమైన ఏర్పాట్ల నడుమ ఎలాంటి అవాంతరాలకు తావులేకుండా సాఫీగా ఈ ప్రక్రియ కొనసాగింది. నూతన ఎక్సయిజ్ పాలసీ నియమ, నిబంధనలను అనుసరిస్తూ ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లు చేశారు. జిల్లాలోని 82 మద్యం షాపులకు గాను 3969 దరఖాస్తులు వచ్చాయని, ఒక్కో షాపు వారీగా దాఖలైన దరఖాస్తులకు సంబంధించిన వారిని వేదిక పైకి ఆహ్వానిస్తూ, వారి సమక్షంలో జిల్లా కలెక్టర్ లక్కీ డ్రా తీస్తూ మద్యం దుకాణాల కేటాయింపును ఖరారు చేశారు. లక్కీ డ్రా కోసం వినియోగించిన టోకెన్ లను అందరికీ చూపిస్తూ, పారదర్శకంగా డ్రా నిర్వహించారు. ఎలాంటి అనుమానాలకు ఆస్కారం లేకుండా లక్కీ డ్రా ప్రక్రియను ఆద్యంతం ఫోటో, వీడియో చిత్రీకరణ జరిపించారు. పెద్ద సంఖ్యలో దరఖాస్తుదారులు హాజరు కావడంతో టోకెన్ కలిగి ఉన్న వారినే లోనికి అనుమతించారు. జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ నవీన్ కుమార్ ఈ సందర్భంగా తెలియచేస్తూ డ్రా ద్వారా సెలక్ట్ అయిన అభ్యర్థులు 22 ఆగస్టు 2023 వ తేదీ లోగా లైసెన్స్ ఫీజులో 6 వ వంతు తప్పనిసరిగా చెల్లించాలని, లేనిచో వారికి 5 లక్షల రూపాయలు ఫైన్ వేయబడుతుందని, అలాగే వారిని తొలగించి మరల డ్రా నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీస్ కమిషనర్ రాజేశ్ చంద్ర, ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

## అభివృద్ధిలో పాలుపంచుకుంటున్న ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటా : మంత్రి



**సూర్యాపేట ఆగస్టు 21 మనం ప్రతినిధిః** నా రాజకీయ జీవితంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి, అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న ప్రతినేత, కార్యకర్తలకు రుణపడి ఉంటానని రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సుమంగళి ఫంక్షన్ హాలులో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సూర్యాపేట ఆశీర్వాదం కొరకు ముడవ సారి అభ్యర్థిగా ప్రకటించిన సిఎం కేసిఆర్, కేటిఆర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న బిఆర్ఎస్ పార్టీ స్ఫూర్తిని ముందుకు తీసుకెళామని, కేసిఆర్ నమ్మకాన్ని నిలబెడతామని, ఉమ్మడి నల్లగొండ జిల్లా 12 స్థానాలలో రానున్న ఎన్నికల్లో ఎగిరేది గులాబీ జెండానే అని, నాతోపాటు 11 మంది శాసనసభ్యులను తిరిగి తమనే ఎన్నుకోవడంపై ప్రజల తరుపున కృతజ్ఞతలను తెలిపారు. రానున్న ఎన్నికల్లో సూర్యాపేట ప్రజలు ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని నందనవనంగాతీర్చిదిద్దడానికి కంకణ బద్దుడనై పని చేస్తానన్నారు. రాజకీయాల్లో టికెట్లు ఆశించడం తప్పుకాదని, టికెట్ రానివారు నిరాశపడవద్దని, వచ్చిన వారు తమ సహచర నేతలతో కలిసి పని చేసి పార్టీకి, నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయాలని కోరారు. మిషన్ కాకతీయ నుండి మొదలై నీటి పారుదల రంగంలో తీసుకున్న అనేక కార్యక్రమాలు, రైతుబంధు, రైతు బీమా, 24 గంటల కరెంట్, కృష్ణ,గోదావరి జలాలను తెచ్చి నల్లగొండ జిల్లాను సస్యశామలం అయిందని పేర్కొన్నారు. రాష్ట్రంలోని అత్యధికంగా రైతాంగం లాభపడిందని, ఉమ్మడి జిల్లా రైతులే అన్నారని, రైతులంతా కేసిఆర్‌పట్ల విశ్వాసంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో కరిగే మంచుకొండని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, జిల్లా గ్రంథాలయ చైర్మన్‌నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పటీసిలు జీడి బిక్షం, సంజీవ్‌నాయక్, ఎంపిపి రవీందర్‌రెడ్డి, రాపర్తి శ్రీనివాస్ గౌడ్,మారిపెద్ది శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**సిఎం కేసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసినబిఆర్ఎస్ శ్రేణులు**

సిఎం కేసిఆర్ సోమవారం తెలంగాణ రాష్ట్రంలో 115 నియోజకవర్గాలలో బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థుల జాబితాను ప్రకటించిన సందర్భంగా సూర్యాపేట అసెంబ్లీ సెగ్మెంట్‌కు మరోసారి మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డికి అవకాశం కల్పించిన సందర్భంగా గులాబీ పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ముఖ్యమంత్రి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో బాధితుల నుండి ధరఖాస్తుల స్వీకరణ



**సూర్యాపేట, ఆగస్టు 21 మనం ప్రతినిధిః**

ప్రజవాణిలో ప్రజల నుండి వచ్చిన ధరఖాస్తులను వెంటనే పరిష్కరం చూపేవిధంగా అధికారులను కలెక్టర్ ఎస్ వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం నూతన కలెక్టరేట్ కార్యాలయంలో గ్రివేన్స్‌డే సందర్భంగా ప్రజల నుండి వివిధ సమస్యలపై ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... సిఎం కేసిఆర్ చే నూతన కలెక్టరేట్, మెడికల్ కళాశాల, డిపిఓ కార్యాలయం, ఇంటిగ్రేటేడ్ మార్కెట్‌లను ప్రారంభించడం జరిగిందని, పేట జిల్లా దినాదినాభివృద్ధి చెందుతున్న తరుణంలో ప్రజలకు మరిన్ని మెరుగైన సేవలను అందించనున్నట్లు తెలిపారు. నూతన భవనంలో ఆయా శాఖలకు కేటాయించిన ఛాంబర్‌లలో వీలైనంత త్వరగా కార్యాలయానికి తమ శాఖలను మార్చాలని అధికారులను ఆదేశించారు. అర్జీలు ఎక్కువగా భూ సమస్యల పై బాధితులు అందించారని, పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమానికి 32..

## నల్గొండ జిల్లా లో బిఆర్ఎస్ అభ్యర్థులు వీరే

**నల్గొండ,ఆగస్టు 21 (మనం ప్రతినిధి ) :** ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 అసెంబ్లీ స్థానాల్లో.. బీఆర్ఎస్ పార్టీకి చెందిన. 12 మంది సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఉన్నారు.

1. నల్గొండ....కంచర్ల భూపాల్ రెడ్డి( సిట్టింగ్)
2. దేవరకొండ(ఎస్టీ)...రమావత్ రవీంద్ర కుమార్( సిట్టింగ్)
3. మిర్యాలగూడ... నల్లమోతు భాస్కర్ రావ్( సిట్టింగ్)
4. మునుగోడు... కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి( సిట్టింగ్)
5. నకిరేకల్(ఎస్సీ)..చిరుమర్తి లింగయ్య( సిట్టింగ్)
6. నాగార్జున సాగర్..నోముల భగత్( సిట్టింగ్)
7. హుజూర్ నగర్.. శానంపూడి సైదిరెడ్డి( సిట్టింగ్)
8. కోదాడ... బొల్లం మల్లయ్య(సిట్టింగ్)
9. తుంగతుర్తి(ఎస్సీ)..గాదరి కిషోర్ కుమార్(సిట్టింగ్)
10. సూర్యాపేట... గుంటకండ్ల జగదీష్ రెడ్డి(సిట్టింగ్.. మంత్రి)
11. ఆలేరు..గొంగిడి సునీత(సిట్టింగ్... విప్)
12. భువనగిరి... పైళ్ల శేఖర్ రెడ్డి ( సిట్టింగ్)



# సిఎమ్మార్ వస్త్ర దుకాణాన్ని ప్రారంభించిన మంత్రి

**సూర్యాపేట టౌన్ ఆగస్టు 21 మనం న్యూస్:** జిల్లా కేంద్రంలోని జాతీయ రహాదారి సర్వీస్ రోడ్డు నందు నూతనంగా ఏర్పాటు చేసిన సిఎంమ్మార్ వస్త్ర దుకాణాన్ని సోమవారం రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి సీనీ నటి మృణల్ ఠాకూర్ తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ....... వివాహాలు, ఇతర శుభకార్యాలకు దూర ప్రాంతాలకు వెళ్లకుండా జిల్లా కేంద్రంలోని అన్ని రకాల వస్త్రాలు ప్రజలకు అందుబాటు ధరలోనే రావడం, అతిపెద్ద దుస్తుల దుకాణాలు ఇక్కడే ఏర్పాటు చేయడం అభివృద్ధికి సూచికని పేర్కొన్నారు. జిల్లా నూతనంగా ఏర్పడిన నాటినుండి అన్ని వస్త్ర వాణిజ్య, వర్తక సమూదాయాలు ఏర్పడంతోపాటు ఎంతో మంది ఇక్కడ పెట్టుబుడులు పెట్టి తమ వ్యాపారాలను ప్రారంభిస్తున్నారని, దీంతో ప్రజలకు ఉపాధి కల్గుతుందని, ఇలాంటి ఎన్నో వాణిజ్య, వ్యాపారాలకు సూర్యాపేట జిల్లా కేంద్రం ఎల్లప్పుడు ఆతీథ్యం ఇస్తుందని, నాణ్యతతో కూడిన వస్త్రాలను ప్రజలకు అందుబాటులో తెచ్చే విధంగా యాజమాన్యం కూడా ఆ దిశగా చోరువ తీసుకోవాలనితెలిపారు.



మొదటగా జ్యోతి ప్రజ్వలన చేసి వస్త్ర దుకాణాన్ని ప్రారంభించారు. ఆయన వెంట మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ల అన్నపూర్ణ, స్థానిక కౌన్సిలర్ కొండపల్లి దిలిప్‌నిఖిల, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గండూరి కృపాకర్, జ్యోతుల కరుణాకర్ తదితరులు పాల్గోన్నారు.

# ప్రజావాణిలో బాధితుల నుండి ధరఖాస్తుల స్వీకరణ





(మొదటి పేజీ తరువాయి)

భూసమస్యలపై, వివిధ శాఖలకు సంబంధించి 6 ధరఖాస్తులు మొత్తం 38 వినతులు అందాయని, వీటికి వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధనపు కలెక్టర్ లు సిహెచ్ ప్రియాంక, వెంకట్‌రెడ్డి, జడ్పీసిఈఓ సురేష్, పిడి కిరణ్, సిపిఓ వెంకటేశ్వర్లు, డిఎఈ రామారావు నాయక్, డిహెచ్ఓ శ్రీధర్‌గౌడ్, డీఈఓ ఆశోక్, డిడిఎంహెచ్ఓ హర్షవర్థన్, సంక్షేమ అధికారులు అనసూర్య, శంకర్, తదితరులు పాల్గోన్నారు.

**పోలీస్ గ్రివేన్స్‌డే**

జిల్లా నూతన పోలీస్ కార్యాలయంలో సోమవారం ప్రజావాణి కార్యక్రమంలో ఎస్పీ రాజేంద్ర ప్రసాద్ పిర్యాధు దారుల నుండి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.....వచ్చిన పిర్యాధులను పరిశీలించి తక్షణమే చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమం ద్వారా బాధితులకు భరోసా కల్పిస్తున్నామని, జిల్లా నలుమూలల నుండి ఎనిమిది పిర్యాధలు అందాయని తెలిపారు. జిల్లా ఎస్పీకి శుభకాంక్షలు తెలిపిన అధనపు ఎస్పీ, సిబ్బంది ఆదివారం సిఎం కేసిఆర్ చేతుల మీదుగా నూతనంగా ప్రారంభించుకున్న జిల్లా పోలీస్ కార్యలయంలో జిల్లా ఎస్పీ రాజేంద్ర ప్రసాద్‌ను అధనపు ఎస్పీ నాగేశ్వర్రావు, సిబ్బంది కలిసి శుభకాంక్షలు తెలి పారు. దీంతో పాటుగా అధనపు ఎస్పీ చాంబర్‌లోకి ఎస్పీ స్వయంగా వెళ్లి ఎఎస్పీ నాగేశ్వర్రావుకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభకాంక్షలు తెలిపారు. దీనిలో భాగంగా డీఎస్పీలు నాగభూషణం, రవి, ఇన్స్‌పెక్టర్‌లు రాజేష్, మహేష్, సిఐలు రాజశేఖర్, అశోక్‌రెడ్డి, మురారి, లింగారెడ్డి, రాఘవులు, రామకృష్ణ, రాము, నాగార్జున సాయిరాం, ఆశోక్, సురేష్, అన్వర్, రాజ శేఖర్, మహేష్, పలువురు సిబ్బంది ఎస్పీ, ఎస్పీకి శుభకాంక్షలు తెలిపారు.

# తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రకటించడం పట్ల హర్షం



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు21(మనం న్యూస్):** తుంగతుర్తి బీఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్‌ను ప్రకటించడంతో మండల కేంద్రంలో జాజిరెడ్డిగూడెంలోని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బాణాసంచా కాల్చుతున్న రంగులు పూసుకొని సంబురాలు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్, జడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, ఎంపీపీ మన్నె రేణుకలక్ష్మినర్సయ్యయాదవ్, సర్పంచ్ బైరబోయిన సునితరామలింగయ్య, ఎంపీటీసీ కనుకు పద్మశ్రీనివాస్, పి. యుగేందర్, ప్రభాకర్, వెంకటయ్య, సురేష్ , బీఆర్ఎస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బీసిలకు గణాంకాల ప్రకారం సీట్లు కేటాయించాలి: డా. రామ్మూర్తి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 21 మనం న్యూస్:** రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బిసీ గణాంకాల ప్రకారం రావాల్సిన సీట్లను వారికే కేటాయించాలని డాక్టర్ రామ్మూర్తి యాదవ్ పేర్కోన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఐఎంఏ ఫంక్షన్‌హాలులో నిర్వహించిన బీసి సంక్షేమ సంఘం జిల్లా సన్నాహక సమావేశంలో పాల్గోన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... ప్రస్తుతం బీసిలకు పార్లమెంట్, అసెంబ్లీలో 50 శాతం సీట్లను కేటాయించాలని లేకుంటే రాజకీయ పార్టీలకు భవిష్యత్ ఉండ దని హెచ్చరించారు. మొదటినుండి బీసిలను కేవలం ఓటర్‌గానే చూస్తున్నారే తప్ప నాయకునిగా ప్రాతినిధ్యం వహించే ఏ పార్టీలో లేదని ఆవేదన వ్యక్తంచేశారు. రాష్ట్రంలో 53 శాతం ఉన్న బీసిలకు కనీస సీట్లు సైతం రాజకీయ పార్టీలు కేటాయించకుంటే బీసిలంతా కలిసి పోరాటం చేసి, తమకు రావాల్సిన న్యాయమైన సీట్లను పొందుతామని తెలిపారు. ఇప్పటికైన అన్ని పార్టీల నాయకులు ఆలోచించి బిసీలకు రాజ్యధికారం దక్కేవిధంగా చూడాలన్నారు. రాష్ట్రంలో తక్కువ శాతం ఉన్న రెడ్డి, వెలమ సావాజిక వర్గాలకు చెందిన వారికే రాజ్యాధికారం దక్కుతుందని, 53 శాతం ఉన్న తమకు ఎందుకు ఆ దిశగా సీట్లను ఇవ్వడంలేదో పార్టీలే సమాధానం చెప్పాలని, తమ ఎదుగుదలను చూసి ఓర్వలేకే నీచరాజకీయాలకు తెరలేపి పార్టీల నుండి పంపేందుకు కుట్రలు పన్నుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం అధ్యక్షుడు ఎర్ర సత్యనారాయణ, భూమన్న యాదవ్, ధనుంజయ్‌నాయుడు, ఎలిమినేటి రమేష్, రామకృష్ణ, రమేష్, కృష్ణమాచారి, లక్ష్మీనారాయణ,దీప,వీరాచారి, రమ, ఆశోక్ తదితరులు పాల్గోన్నారు.

# యూటీఎఫ్ సభ్యత్వ నమోదు



**గరిడేపల్లి,ఆగస్టు21,మనంన్యూస్:** యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం యూటీఎప్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మండల అధ్యక్షులు యలక రాజశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో విజయవంతంగా కొనసాగింది. ఈ కార్యక్రమాన్ని యూటిఎఫ్ జిల్లా కార్యదర్శి రవీందర్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ... సభ్యత్వ నమోదును మండలంలోని అన్ని పాఠశాలలో విజయవంతంగా నిర్వహించామని, విద్యా, ఉపాధ్యాయ రంగ సమస్యలపై నిరంతరం యూటీఎప్ పోరాటం చేస్తుంద న్నారు. ఈ కార్యక్రమంలో యూటీఎప్ సభ్యులు కోటేశ్వర్‌రావు, వెంకట్‌రెడ్డి, మనమథరెడ్డి, నర్సయ్య, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్,శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

# లోక్ ఆదాలత్‌ను విజయవంతం చేయాలి

**– సీనియర్ సివిల్ జడ్జి శ్యామ్‌కుమార్**

**హుజూర్‌నగర్,ఆగస్టు21,మనంన్యూస్:** సెప్టెంబర్ 9న జరగనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్‌లో ఎక్కువ కేసులు రాజీ అయ్యే విధంగా న్యాయవాదులు, పోలీసులు కృషి చేయాలని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యామ్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణంలోని న్యాయస్థానంలో న్యాయవాదులతో నిర్వహించిన సమావేశంలో ఆయన వాట్లాడుతూ..... కేసుల పెండింగ్‌ల భారాన్ని తగ్గించడానికి నిర్వహించనున్న జాతీయ మెగా లోక్ ఆదాలత్‌ను నిర్వహిస్తున్నట్లు ఈ లోక్ ఆదాలత్‌లలో ఎక్కువ కేసులు పరిష్కరించి రాజీ అయ్యేలా చూడాలన్నారు. ఇసుక, పీడీఎస్ బియ్యం రవాణ చేస్తున్న వాహానాలు, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహానాలను కూడా ఈ లోక్ ఆదాలత్‌ల ద్వారా పరిష్కరించుకోవడానికి ఆవకాశం కల్పించాలని న్యాయవాదులు కోరగా ఈ విషయమై జిల్లా ప్రధాన న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్ళి వారి సూచనల మేరకు పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు కాల్వ శ్రీనివాస్‌రావు, కుక్కడపు బాలకృష్ణ, చల్లా కృష్ణయ్య, రవీకుమార్, యాదగిరి, అంజయ్య, రమణారెడ్డి, సురేష్‌నాయక్, వెంకటేష్ నాయక్, జక్కుల వీరయ్య, నవీన్, సైదాహుస్సేన్, వీరయ్య, నర్సింహరావు, ప్రదీప్తి, విజికే మూర్తి, చంద్రయ్య, వెంకటేష్, నాగార్జున, సురేష్, నగేష్‌రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.



# టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్న బిఆర్ఎస్ శ్రేణులు



**తిరుమలగిరి ఆగస్టు 21 మనం న్యూస్:** రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో తుంగతుర్తి నియోజకవర్గం నుండి ప్రస్తుత ఎమ్మెల్యే గాదరి కిషోర్ కూమార్ మూడవ సారి కూడా ఇక్కడినుండే పోటీ చేసేందుకు బిఆర్ఎస్ అధినేత పేరును సోమవారం ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు తెలంగాణ చౌరస్తాలో బాణాసంచ కాల్చి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు దూపాటి రవీందర్, కందూకూరి బాబు, సందీప్, గోపాల దాసు, రమేష్, వీరేష్, నరేష్, రాజు, నవీన్, పరుషురామ్, సోమశేఖర్, సోమయ్య పాల్గోన్నారు.

# ప్రజా ఆశీర్వాధంతో మళ్ళీ గెలుస్తా

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- 2023 అభ్యర్థుల జాబితాలో శానంపూడి సైదిరెడ్డి పేరు ఖరారు
- ముఖ్యమంత్రి కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే సైదిరెడ్డి





**హుజూర్‌నగర్,ఆగస్టు21,మనంన్యూస్ః**

తెలంగాణ రాష్ట్రంలో జరగనున్న 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తొలి విడత ఎమ్మెల్యేల అభ్యర్థుల జాబీతాను ముఖ్యమంత్రి కేసీఆర్ సోమవారం హైదరాబాద్ తెలంగాణ ప్రగతి భవన్‌లో ప్రకటించారు. హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా మళ్ళీ శానంపూడి సైదిరెడ్డి పేరు ఖరారు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శానంపూడ సైదిరెడ్డి మీడియా విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ.... హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గతంలో ఎన్నడు జరగని విధంగా నేను ఎమ్మెల్యేగా గెలిచిన 4సంవత్సరాల పాలన కాలంలో రూ. 3500కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేసి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందుంచానన్నారు. ప్రజల ఆశీర్వాధం అభివృద్ధి వలనే హుజూర్‌నగర్ ఎమ్మెల్యేగా నన్ను సీఎం కేసీఆర్ ప్రకటించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని సీఎం కేసీఆర్ నేతృత్వంలో దేశంలో ఎక్కడ లేని విధంగా అద్భుతమైన ప్రగతి, అభివృద్ధి సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్నారు. చరిత్రలో ఎన్నడు లేని విధంగా 119అభ్యర్థులకు గాను 115మంది అభ్యర్థుల పేర్లను మొదటి జాబీతాలో ప్రకటించిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గం అభివృద్ధికి ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని వచ్చే ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీని గెలిపించేందుకు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు సైనికులా పనిచేయాలని, ప్రజలు మళ్ళీ ఆశీర్వధించి గెలిపించాలని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి కోరారు.

**బీఆర్ ఎస్ శ్రేణుల సంబరాలు.....** హుజూర్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థిగా 2వ విడత జాబితాలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పేరు ప్రకటించడం పట్ల పట్టణ బీఆర్ ఎస్ శ్రేణులు సోమవారం స్థానిక హుజూర్‌నగ ర్ అడ్డరోడ్డు సెంటర్‌లో బాణసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ బీఆర్ఎస్ పార్టీ అద్యక్షులు చిట్యాల అమర్‌నాథ్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ అమర్, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకోవాలి

**– మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి**





**నేరేడుచర్ల,ఆగస్టు21,మనంన్యూస్ః**

నేరేడుచర్ల పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన సితారా ఫ్రెండ్స్ కేఫ్ టీ సెంటర్‌ను సోమవారం నేరేడుచర్ల పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మున్సిపల్ వైస్ చైర్మన్ చల్లా శ్రీలతరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... యువత స్వయం ఉపాధి అవకాశాలు పెంపొందించుకుని ఒకరిపై ఆధారపడకుండా నలుగురికి ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలన్నారు. కేఫ్ సెంటర్ ద్వారా ప్రజల మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అభివృది కమిటీ చైర్మన్ గుర్రం మార్కండేయ, సితారా కేఫ్ టీ సెంటర్ యాజమాన్యం వన్నెం ఉపేందర్, నల్లంగి ఉదయ్, మండల పద్మశాలి సంఘం అధ్యక్షులు పిల్లలమర్రి పుల్లారావు, రూపాని ఉదయ్, చిన్నపల్లి శ్రీను, రవి, అనిల్, యోగా గురుజి తమ్మర నర్సింహారెడ్డి, ఎల్‌హెచ్‌పీఎస్ రాష్ట్ర నాయకులు ధరావత్ నవీన్‌నాయక్, అర్చకులు ముడుంబై దామోదరచార్యులు పాల్గొన్నారు.

# స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి

**– సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను**



**మఠంపల్లి,ఆగస్టు21,మనంన్యూస్ః**

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 40సంవత్సరాలుగా నామమాత్రపు వేతనాలతో పనిచేస్తున్న స్వీపర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించానలి సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలం శ్రీను అన్నారు. మండల కేంద్రంలో సీఐటీయూ అనుబంధ స్వీపర్ల యూనియన్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో శీలం శ్రీను పాల్గొని మాట్లాడుతూ.... స్వీపర్లకు ప్రభుత్వ గ్రాంట్ నుండి వేతనాలు ఇవ్వాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ సయ్యద్ రన్మీయా, స్వీపర్ల సంఘం అధ్యక్షురాలు కుమారి, లాల్‌సాహెబ్, కోటి, భవాని, సాలమ్మ, యశోధ, మీరాబీ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## రూ. 25 కోట్లతో కళాభారతి



**సూర్యాపేట టౌన్ ఆగస్టు 21 మనం న్యూస్ః** సూర్యాపేట జిల్లా కేంద్రంలో రూ. 25 కోట్ల వ్యయంతో కళాభారతి ఆడిటోరియాన్ని ఆదివారం ముఖ్యమంత్రి కే సిఆర్ మంజురు చేయడం పట్ల హర్షం వ్యక్తంచేస్తు, అందుకు అన్ని విధాలుగా సహకరించిన మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి కృతజ్ఞతలు తెలుపుతు సోమవారం విజయభాను కళాసమితి అధ్యక్షుడు గిలకత్తుల పుల్లయ్య ఆధ్వర్యంలో స్థానిక ట్యాంక్ బండ్‌లో ముఖ్యమంత్రి, మంత్రి చిత్రపటాలకు క్షీరాభిషేకం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా గ్రంథాలయ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ పాల్గోన్నారు. ఈ కార్యక్రమంలో బాల్ భవన్ సూపరిండెంట్ బండి రాధకృష్ణ, జూనియర్ గంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, హమిద్‌ఖాన్, సత్యనారాయణరెడ్డి, దాసరి సత్యం, లింగయ్య తదితరులు పాల్గోన్నారు.

## పేద ప్రజలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయం



**జాజిరెడ్డిగూడెం, ఆగస్టు21(మనం న్యూస్)ః**

పేద ప్రజలకు సేవ చేయడమే ఆరాధ్య ఫౌండేషన్ ధ్యేయమని తెలంగాణ ఉద్యమకారులు, ఆరాధ్య ఫౌండేషన్ ఛైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. సోమవారం జాజిరెడ్డిగూడెం మండలం అర్వపల్లిలో ఆరాధ్య ఫౌండేషన్ మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బైరబోయిన సైదులు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నర్సింగ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు వజ్జె వీరయ్య, అంకిరెడ్డి శ్రీను, ప్రధాన కార్యదర్శిగా ఇటికాల చిరంజీవి, కార్యదర్శిగా నాగాచారి, సహాయ కార్యదర్శులుగా బండారి గిరిబాబు, శిగ రవికుమార్, కోశాధికారిగా మల్లేష్, సహాయ కార్యదర్శులుగా ఆంగోతు నర్సింహానాయక్, కార్యవర్గ సభ్యులుగా దాసరి రాజు, సైదులు, కృష్ణమూర్తి, ఉదయ్, కాశీమ్, శ్రీను, నవీన్, లక్ష్మన్, కొమ్ము విజయ్, దాసరి రవీందర్, ఆకారపు శ్రీను, శిగ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ తోనే అభివృద్ధి..!

**– హ్యాట్రిక్ విజయం అందించాలి – బీఆర్ఎస్ నేతలు**

**మిర్యాలగూడ ఆగస్టు 21 (మనం న్యూస్) :**

మిర్యాలగూడ నియోజకవర్గ సంపూర్ణ అభివృద్ధి బీఆర్ఎస్ తోనే ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావుతోనే సాధ్యమని , బీఆర్ఎస్ పట్టణ యూత్ వైస్ ప్రెసిడెంట్ యర్రమాళ్ల దినేష్ అన్నారు. బీఆర్ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర్ రావును ప్రకటించిన నేపథ్యంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ఎదుట బాణా సంచా పేల్చి సంబరాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గత ఎమ్మెల్యేల హయాంలో ఈ ప్రాంతంలో చేయని అభివృద్ధి గడిచిన తొమ్మిదేళ్లలో జరిగిందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ తో పాటు ప్రతి ఆపదలో ఎమ్మెల్యే భాస్కర్ రావు తో పాటు ఫౌండేషన్ చైర్మన్ సిద్ధార్థ అందుబాటులో ఉండి భరోసా ఇస్తున్నారన్నారు. మళ్లీ ఎమ్మెల్యే గా హ్యాట్రిక్ విజయం అందించాలని ప్రాంత ప్రజలను కోరారు. ఈ కార్యక్రమములో తెలంగాణ రాష్ట్ర ఆగ్రోస్ చైర్మన్ తిప్పన విజయసింహారెడ్డి ,మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ , వైస్ చైర్మన్ కుర్ర విష్ణు, పెద్ది శ్రీనివాస్ , పిన్నబోయిన శ్రీనివాస్ , సాధినేని శ్రీనివాస్ , పెదమామ్ జీవన్ కుమార్ తదితరులున్నారు.

## నకిరేకల్ ఎమ్మెల్యేగా చిరుమర్తి లింగయ్య గెలుపుకు ప్రతి ఒక్కరం కృషి చేయాలి

### – మున్సిపల్ చైర్మన్ కోమటి రెడ్డి చిన్న వెంకట్ రెడ్డి



**చిట్యాల, ఆగస్ట్ 21(మనం న్యూస్ ):** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ నకిరేకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా చిరుమర్తి లింగయ్య పేరు ప్రకటించిన సందర్భంగా చిట్యాల పట్టణ కేంద్రంలో మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్ రెడ్డి అధ్వర్యంలో బాన సంచా కాల్చి, మిఠాయిలు పంచి సంబరాలు చేసిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి, మున్సిపల్ శాఖ మంత్రివర్యులు కేటీర్ కి, ఉమ్మడి నల్లగొండ జిల్లా అభివృద్ధి ప్రదాత జగదీశ్వర్ రెడ్డి కి, కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా ప్రతి ఒక్కరం మూడోసారి ఎమ్మెల్యేగా లింగయ్య ని గెలిపించుకోవడానికి కృషి చేయాలన్నారు. బిఆర్ఎస్ పార్టీ సంక్షేమ పథకాలను, చిరుమర్తి లింగయ్య చేసి నటువంటి అభివృద్ధి పనులను గడపగడపకు తీసుకెళ్లి వివరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఆవుల ఐలయ్య , కార్యదర్శి కల్లూరి మల్లారెడ్డి , సుంకరి యాదగిరి , కర్నాటి ఉప్పల్ రెడ్డి , గుండెబోయిన సైదులు , మేOడే సైదులు , జిట్టా చంద్రకాంత్, బెల్లీ సత్తయ్య, దాసరి నరసింహ, చిత్రగంటి ప్రవీణ్ ,శీల సత్యనారాయణ , జయర శివ, ఎండి ముబీన్ , రుద్రవరం యాదయ్య, ఆవుల ఆనంద్ ,జిట్టా శేఖర్ , జోగు శ్రీకాంత్,గండమల్ల శంకర్, చింతపల్లి బిక్షం ,వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు ఎంపీటీసీలు , కౌన్సిలర్, ఆప్షన్ నెంబర్లు , వివిధ హోదాలో ఉన్న చైర్మన్లు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల హర్షం



**మునుగోడు ఆగష్టు 21(మనం న్యూస్):** సీఎం కేసీఆర్ రాష్ట్రంలోని 115 బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను సోమవారం ప్రకటించారు దానిలో భాగంగానే మూడవసారి మునుగోడు ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిని ప్రకటించారు ఈ సందర్భంగా మునుగోడు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో బాణసంచాలు కాల్చి ఘనంగా సంబరాలు నిర్వహించారు ఈ సందర్భంగా మరోసారి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి హ్యాట్రిక్ విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కర్నాటి స్వామి యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు బండ పురుషోత్తం రెడ్డి, జూనియర్ పాల్వాయి గోవర్ధన్ రెడ్డి, రావిరాల కుమారస్వామి, బండారు వెంకన్న, పందుల పాపయ్య, పగిల్ల సతీష్, పెరమళ్ల ప్రణయ్, బొడ్డు నాగరాజు గౌడ్, రెడ్డిమల్ల రామ్ శంకర్ ఉడుత శ్రీశైలం ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ శ్రేణులు సంబరాలు




**చింతపల్లి ఆగస్టు 21 (మనం న్యూస్):** సీఎం కేసీఆర్ ప్రగతిభవన్లో సోమవారం విలేకరులతో 115 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను ప్రకటించడం జరిగింది. ఈ తరుణంలో దేవరకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా రామావత్ రవీంద్ర కుమార్ ను ప్రకటించడం వల్ల టిఆర్ఎస్ శ్రేణులు బాణాసంచా కాల్చి మిఠాయి పంచుకోని హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు చింతపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయినాథ దేవాలయంలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మాట్లాడుతూ దేవరకొండ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా కృషి చేస్తానని ప్రజలందరూ సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, జడ్పిటిసి సభ్యురాలు ప్రవీణ, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, నరేందర్ రావు, మాస భాస్కర్, బాదేపల్లి పులి రాజు గౌడ్, వింజమూరీ రవి, బీసీ సెల్ మండల అధ్యక్షుడు అండే కార్ అశోక్, మైనార్టీ నాయకులు ఎండి ఖలేద్, అజీమ్, యువజన నాయకుడు గడ్డం శేఖర్ గౌడ్, సీమర్ల శ్రీను, బొడ్డు మధు, పోలేపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## సమిష్టి కృషితో మళ్లీ ఎమ్మెల్యే గా గెలిపిస్తాం..!

### కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు..!



**మిర్యాలగూడ ఆగష్టు 21 (మనం న్యూస్) :**సీఎం కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను , అవసరమైన నిర్మాణ పనులను చిత్తశుద్ధితో నియోజకవర్గ వ్యాప్తంగా చేపడుతూ ఈ ప్రాంత అభివృద్ధికి పాటుపడుతున్న ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావును , బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మళ్లీ గెలిపిస్తామని మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డు ఇందిరమ్మ కాలనీ కౌన్సిలర్ సాధినేని స్రవంతి శ్రీనివాసరావు అన్నారు. మిర్యాలగూడ ఎమ్మెల్యే అభ్యర్థిగా భాస్కర్ రావు ను ప్రకటించడంపై సోమవారం కౌన్సిలర్ శ్రవంతి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో వార్డులో 200 మందితో కలిసి ర్యాలీ నిర్వహించి , పలు చౌరస్తాలో బాణా సంచా కాల్చారు. ఈ సందర్భంగా శ్రీనివాస రావు మాట్లాడారు. దామరచర్ల మండలం వీర్లపాలెం వద్ద యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ తో లిఫ్ట్ లు, చెక్ డ్యాం ల నిర్మాణ పనులతో పాటు సీసీ, బీటీ రోడ్లు ఇతర అభివృద్ధి పనులను చేపట్టింది అన్ని వర్గాల ప్రజలకు తెలిసిందే నన్నారు. ఈ ప్రాంతాన్ని మరింత డెవలప్ చేసేందుకు మరోసారి ఎమ్మెల్యే గా భాస్కర్ రావు కు ఛాన్స్ ఇవాల్సిన అవసరం ఉందన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజా ప్రతినిధులు గెలుపు లక్ష్యంగా ఎక్కడ నిర్లక్ష్యంగా ఉండ కుండా కృషి చేయాలని కోరారు. పేద ప్రజలకు మన వంతుగా సేవ సేవ చేసేందుకు పార్టీని ఎమ్మెల్యే ను గెలిపించాలని చెప్పారు.కార్యక్రమములో వార్డు అధ్యక్షులు మురళి చారి , బి ఆర్ ఎస్ కార్యకర్తలు , శ్రీనన్న సైన్యం పాల్గొన్నారు.

## పద్మశాలి సంఘ అభివృద్ధికి కృషి చేస్తా: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్



**చింతపల్లి ఆగస్టు 21 ( మనం న్యూస్):** పద్మశాలి సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని దేవరకొండ శాసనసభ్యులు రామవత్ రవీంద్ర కుమార్ పేర్కొన్నారు. నల్లగొండ జిల్లా చింతపల్లి మండలంలోని రిజర్వాయర్ ఎదురుగా పద్మశాలి సంఘ భవన నిర్మాణ ప్రారంభోత్సవ కార్యక్రమంలో సోమవారం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... సమాజంలోని పద్మశాలి కుటుంబ సభ్యులందరూ రాజకీయపరంగా రాణించినప్పుడే తగిన గుర్తింపు లభిస్తుందన్నారు. ఎన్నికల తరుణంలో సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి మరొకసారి అవకాశం కల్పించి ప్రభుత్వం తీసుకొచ్చేందుకు పద్మశాలి కుటుంబ సభ్యులందరూ సహకరించాలన్నారు. రూ. 15 లక్షల రూపాయలతో రెండు భవనాలు ఏర్పాటు చేసేందుకు తగిన చర్య తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారు. పద్మశాలీలందరూ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి, జెడ్పిటిసి సభ్యురాలు కంకణాల ప్రవీణ, గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, కురుమేడ్ ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, మాస భాస్కర్, బాదేపల్లి పులి రాజు గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, మాల్ మార్కెట్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మాల్ పద్మశాలి సంఘ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు

## గ్రామపంచాయతీ భవనం పోర్టుకో నిర్మాణానికి శంకుస్థాపన.



**మునుగోడు ఆగష్టు 21(మనం న్యూస్):**మండల కేంద్రంలోని ఇప్పర్తి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనం బ్యాలెన్స్ వర్క్ పోర్టుకో నిర్మాణానికి ఎంపీటీసీ నిధుల నుండి రెండు లక్షల రూపాయలతో కిష్టాపురం ఎంపీటీసీ బీమనపల్లి సైదులు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గ్రామ పంచాయతీ నిర్మాణాలు భవనాలు త్వరగా పూర్తి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొజ్జ సుజాత శీను, ఉపసర్పంచ్ అడెప్ సైదులు, వార్డ్ మెంబర్ వర్జాల రాంబాబు, కార్యదర్శి బండ లింగస్వామి విద్య కమిటీ చైర్మన్ విశ్వనాధుల పూర్ణ చారి బండమీది శ్రీశైలం కారోబారు ఎర్రగొని లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కూచిపూడి గ్రామంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచిన ఎంపిటిసి శంకరశెట్టి కోటేశ్వరరావు



**కోదాడ,ఆగష్టు 21మనం న్యూస్:** కోదాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా కోదాడ శాసనసభ్యులు శ్రీ బొల్లం మల్లయ్య యాదవ్ కి తెలంగాణ ముఖద్వారమైన కోదాడ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గా మరోమారు తిరిగి బొల్లం మల్లయ్య యాదవ్ ను ప్రకటించిన నేపథ్యంలో సీఎం కేసీఆర్ కి హృదయ పూర్వక ధన్యవాదములు తెలుపుతూ కూచిపూడి గ్రామంలోఎంపిటిసి శంకర శెట్టి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో టపాసులు కాల్చి స్వీట్లు పంచిపెట్టారు.మళ్ళీ కోదాడకు మల్లన్నే ఎమ్మెల్యే అని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఅర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు షేక్ అబ్దుల్ నభి,మాజీ సర్పంచ్ బాబూరావు ,బిఆర్ఎస్ నాయకులు శెట్టి నాంచారయ్య,మిరియాల రామారావు ,సైదులు,దశరథ,నన్నే సాహెబ్,బాబు, చంద్రయ్య ,మీరా,మస్తాన్, సైదా,రంగారావు,రాముడు తదితరులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజల ఆశీర్వాదమే మళ్లీ టికెట్ ఇప్పించింది

**– జన్మంతా కోదాడ నియోజకవర్గ ప్రజలకు అంకితం.**

**:రెండవసారి టికెట్ ఇచ్చి ఆశీర్వదించిన సీఎం కేసీఆర్ కు జీవితాంతం రుణపడి ఉంటా:ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**

**కొదాడ,ఆగష్టు 21మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదాలే మళ్లీ తనకు ఎమ్మెల్యేగా టికెట్ రావడానికి కారణమయ్యాయని కోదాడ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు.సోమవారం ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రకటించిన తొలి జాబితాలో కోదాడ నియోజకవర్గానికి తిరిగి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ కు టికెట్టు ఖరారు చేసారు.ఈ సందర్భంగా స్పందించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆనాడైనా ఈనాడైనా ప్రజలు చూపించిన ఆదరణ అభిమానమే నన్ను ఈ స్థాయికి తీసుకొచ్చిందని,మరోసారి బిఆర్ఎస్ పార్టీ కోదాడ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం ఇచ్చి విజయదుంబికా ఎగరడానికి మీ అభిమానం ఎల్లప్పుడూ ఇలానే ఉండాలని అని ఆకాంక్షించారు.ముఖ్యమంత్రి కేసీఆర్ కు జన్మజన్మల కృతజ్ఞతుడై ఉంటాన్నారు.కోదాడ నియోజకవర్గ ప్రజలకు సేవ చేసే అవకాశాన్ని మళ్లీ కల్పించినందుకు ఆయన ఆనందభాష్పాలతో సీఎం కేసీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.కోదాడ నియోజకవర్గ ప్రజలకు తన జీవితాన్ని అంకితం చేస్తున్నానన్నారు.నియోజకవర్గ ప్రజలతో తనకున్న బంధం పేగు బంధం కన్నా గొప్పది అన్నారు.రాబోయే ఎన్నికల్లో భారీ మెజారిటీతో తనని గెలిపించి సీఎం కేసీఆర్ కు కానుకగా ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.కోదాడ నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు.కాగా ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్



టికెట్ ఖరారు కావడం పట్ల కోదాడ నియోజకవర్గ ప్రజల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి.పెద్ద ఎత్తున నియోజకవర్గం వ్యాప్తంగా సంబరాలు మిన్నంటాయి.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం

**:కట్ట బజారు గాంధీనగర్ బంజర కాలనీ బాలాజీ నగర్,కొమరబండ లలో అభివృద్ధి శూన్యం**

**:ఎఫ్సీఐ కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలి:డా,,అంజి యాదవ్**

**కోదాడ, ఆగష్టు 22మనం న్యూస్:**

కోదాడ పట్టణ పరిధిలోని ప్రజా సమస్యలే ప్రధాన ఎజెండాగా నిరంతరం ఉద్యమిస్తాం.35 వార్డులలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక సక్రమంగా రోడ్డు లేక ప్రజలు ఎంతో ఇబ్బంది పడుతున్నారు అని డాక్టర్ అంజి యాదవ్ అన్నారు.సోమవారం మన ఊరుకు మన గడపకు మన అంజన్న కార్యక్రమంలో భాగంగా పట్టణ పరిధిలోని భవాని నగర్,గాంధీనగర్,బంజర కాలనీ,బాలాజీ నగర్,టీచర్స్ కాలనీ,సాలార్జంగ్ పేట ,కోమరబండ, మాతా నగర్,నయా నగర్ లో పర్యటించిన డాక్టర్ అంజి యాదవ్.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డులో ప్రతి గడపకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ పట్టణంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేక సరైన రోడ్డు లేక వర్షాల సమయంలో నానా ఇబ్బందులు పడుతున్నామని ప్రజలు వాపోతున్నారని అన్నారు. బాలాజీ నగర్ లో గల ఎఫ్సీఐ గోడౌన్ లలో పనిచేస్తున్న కార్మికులకు ఈఎస్ఐ,పీఎఫ్ సౌకర్యం కల్పించాలని అన్నారు.ప్రజలు వార్డులలో తమ కష్టాలను చెప్పుకుంటూ కన్నీరు మున్నీరు అవుతున్నారని కేవలం రాజకీయ నాయకులు ఎలక్షన్ సమయంలో మాత్రమే తమను కలుస్తారని తరువాత తమకు ఏ సమస్య వచ్చినా పట్టించుకోరని సమస్య గురించి అడిగితే బెదిరిస్తున్నారని అన్నారు.మాకు కష్టాల్లో అండగా నిలబడే వాళ్ళని పార్టీతో సంబంధం లేకుండా ఓట్లేసి గెలిపించుకుంటామని అంటున్నారని అన్నారు.ఈ నియోజకవర్గంలో పాతతరం నాయకులకు కాలం చెల్లిందని నూతన తరం యువకుల నాయకత్వం ఎంతైనా అవసరం ఉందని చెప్పుకుంటున్నారని అంజి యాదవ్



అన్నారు..ఈ కార్యక్రమంలో రాజశేఖర్ నాయుడు దేశినేని,తోట కమలాకర్,వెంకటేష్ బాబు,నవీన్ ,కతిమాల వెంకన్న, మాలోవత్ బాలు,బండి గోపి,జగ్య, బాణావత్ రాజా,సాయి,సంతోష్ ,గోపి,చిన్న బుజ్జి,స్రవంతి,బాలి లక్ష్మి,సునీత ,రమణి,నవీన్,అభినవ్,పవన్,నందు,చంటి తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు బి.ఆర్.ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రకటనతో కార్యకర్తల సంబరాలు



**చండూర్, ఆగష్టు 21( మనం న్యూస్ )**

మునుగోడు బి.ఆర్.ఎస్ శాసనసభ్యులు అభ్యర్థి గా కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ని నేడు కే.సీ.ఆర్ ప్రకటించడంతో చండూరు మండలం బి.ఆర్.ఎస్ శ్రేణులు ముఖ్య మంత్రి కేసీఆర్ గారికి కృతజ్ఞతలు తెలియ జేస్తూ, చౌరస్తాలో పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు భూతరాజు దశరథ మండల పార్టీ అధ్యక్షుడు పాటల వెంకన్న, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు పెదగాని వెంకన్న, కౌన్సిలర్ కోడి వెంకన్న, బొడ్డు సతీష్ ,మల్లేష్ ,నాగార్జున,వెంకన్న, నెల్లూరి శ్రీను, చొప్పరి దశరథ, దోటి చంద్రశేఖర్ పాల్గొన్నారు

## మూడవసారి తుంగతుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా గాదరి కిషోర్ కుమార్ పేరు ప్రకటించడంతో సంబరాలు చేసుకుంటున్న మోత్కూర్ బి ఆర్ ఎస్ నాయకులు

**మోత్కూర్, ఆగష్టు 22మనం న్యూస్:**



తెలంగాణ భవన్ లో సోమవారం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవ సారి తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా గాదరి కిశోర్ కుమార్ పేరు ప్రకటించడంతో మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాణసంచా కాల్చి స్వీట్లు తినిపించుకుంటు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోబిఆర్ఎస్ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులుపొన్నెబొయిన రమేష్ సోంమల్లు రైతు బంధు మండల కోఆర్డినేటర్, జిల్లా ఎస్సి, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు దాసరి తిరుమలేష్, మోత్కూర్ మున్సిపాలిటీ 12 వ వార్డ్ కౌన్సిలర్ కూరేళ్ల కుమార స్వామి, రాంపాక నాగయ్య సర్పంచ్ ల ఫోరమ్ అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ విష్ణు మూర్తి, వర్రే శ్రీనివాస్, ఉప్పల యాదగిరి, దాచారం మాజీ సర్పంచ్ వస్తాద్, ఆయాజ్, ఎస్సి సెల్ అధ్యక్షుడు చెడిపెల్లి, రఘుపతి మెరిగాల వెంకన్న, దొండ నర్సయ్య, లింగం, బిఆర్ఎస్వీ మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి, సోషల్ మీడియా క్లో కోఆర్డినేటర్ దాసరి నవీన్ కుమార్, కూరేళ్ల రమేష్ ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి, దొండ మహేందర్, కొక బిక్షం, నరేందర్, బిక్షం, నర్సింహ, సురేందర్, యాకులు, పాపయ్య, ఎలెందర్, సురేష్, మచ్చగిరి, నరేష్, సాగర్, మధు, తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ పార్టీ శ్రేణుల సంబరాలు



**గుండాల,** ఆలేరు నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గొంగిడి సునీత మహేందర్ రెడ్డి కి ముఖ్యమంత్రి కేసీఆర్ మూడవసారి ప్రకటించిన సందర్భంగా సోమవారం రోజున మండల కేంద్రంలోని బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం ముందు పార్టీ శ్రేణులు బాణాసంచాలు కల్చి సంబరాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో తాండ్ర శోభన్ గోల్కొండ రాములు అనపర్తి రాజు లింగయ్య అన్నపర్తి బిక్షం ఆంజనేయులు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందజేసిన పల్లె రవి



**మునుగోడు ఆగష్టు 21(మనం న్యూస్) :** మునుగోడు మండల కేంద్రానికి చెందిన ముచ్చపోతుల యాదగిరి కొద్ది రోజుల క్రితం కారు ప్రమాదంతో హైదరాబాదులోని గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు విషయం తెలుసుకున్న రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్ యాదగిరి కుటుంబ సభ్యులను పరామర్శించి 10000/– రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ కార్యక్రమం లో ఉజ్వల రూరల్ డెవలప్మెంట్ అధ్యక్షుడు బొడ్డు నాగరాజు గౌడ్, పెరమాండ్ల యాదగిరి, పెరమాండ్ల ప్రతాప్ గారు, నిరుడు సైదులు, అద్దంకి వెంకటయ్య, గాలి సాయి చందు, జీవన్ కుమార్, మెడి అశోక్, యనమల లింగస్వామి, గాలి యాలాద్రి సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం కేసీఆర్‌ను కలిసిన బూర్గంపహాడ్ జడ్పీటీసీ శ్రీలత దంపతులు



**బూర్గంపహాడ్, ఆగష్టు 21 (మనం న్యూస్)ః**

ప్రగతి భవన్ లో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ని బూర్గంపహడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత–రామ కొండారెడ్డి దంపతుల సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్ తమను అభినందించినట్లు జెడ్పీటిసి తెలిపారు. సేవా కార్యక్రమాలు, పార్టీ కోసం పనిచేసే విధానం తనకు తెలుసునని పేర్కొనట్లు తెలిపారు. గోదావరి వరదలు గురించి చర్చించారు. వరదల సమయంలో ఆస్తి, పంట నష్టం జరుగుతోందని సిఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. వరద నష్ట నివారణ చర్యలు కోసం కొన్ని ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయని, త్వరలో పూర్తి చేసి అ ప్రాంత అభివృద్ధికి కట్టుబడి ఉంటామని సిఎం పేర్కొన్నట్లు జెడ్పీటిసి తెలిపారు.

# మార్కెట్ కమిటీ చైర్మన్ పాలక మండలి ప్రమాణస్వీకారం



**వలిగొండ, ఆగస్టు 21 (మనం న్యూస్):** వలిగొండ రామన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ గా వలిగొండ మండలానికి చెందిన తెలంగాణ ఉద్యమ నేత పైళ్ళ రాజవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ గా కంభంపాటి శ్రీనివాస్, పాలకవర్గ సభ్యులు బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారని సోమవారం మండల కేంద్రంలోని సాయి గణేష్ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం దోనూరు ప్రతాపరెడ్డి ఫంక్షన్ హాల్ లో జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా మంత్రివర్యులు గుంతకండ్ల జగదీశ్వర్ రెడ్డి, జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి,ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుంభం అనిల్ కుమార్ రెడ్డిలు హాజరవుతారని బీఆర్ఎస్ శ్రేణులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమ నాయకులకు తగిన ప్రాధాన్యత ఇస్తున్న పార్టీ బీఆర్ఎస్ పార్టీ అని, తెలంగాణ ఉద్యమంలో ముఖ్య భూమిక పోషించిన నాయకులను ప్రోత్సహించడంలో కెసిఆర్, కేటీఆర్ ముందుంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, పిఎసిఎస్ చైర్మన్ సుర్కంటి వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు తుమ్మల వెంకట్ రెడ్డి పిఎసిఎస్ డైరెక్టర్ కొమురెల్లి సంజీవరెడ్డి రైతు సమన్వయ మండల కోఆర్డినేటర్ పడమటి మమత, చిట్టెటి జనార్దన్ రెడ్డి, గూడూరు శివశాంత్ రెడ్డి, కీసర్ల సత్తిరెడ్డి దేగల పాండరి,ముద్దసాని కిరణ్ రెడ్డి, బోళ్ల శ్రీనివాస్, కుందారపు కొమురయ్య, పల్లెర్ల రాజు,ఎమ్మె లింగస్వామి ధనంజయ్య, పోలేపాక సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# బుద్ధ వనం అద్భుత బౌద్ధ ప్రపంచం..... శ్రీలంక కళాకారులు



**నాగార్జునసాగర్ ,ఆగస్టు 21 మనం న్యూస్.** నాగార్జునసాగర్ లో తెలంగాణ ప్రభుత్వం నిర్మించిన బుద్ధవనం ఒక అద్భుతమైన బౌద్ధ ప్రపంచమని శ్రీలంక కళాకారులు గామిని జయ సంగే, అమితాబ్ ఉదయ్ లు తెలిపారని బౌద్ధ విషయా నిపుణులు చరిత్రకారులు బుద్ధ వనం కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి అన్నారు. బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆహ్వానం మేరకు శ్రీలంకకు చెందిన కళాకారులు సోమవారం బుద్ధవనాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనం కన్సల్టెంట్ ఈమని శివనాగిరెడ్డి శ్రీలంక కళాకారులకు బుద్ధ చరిత వనం ,జాతకవనం, స్తూపవనం, ధ్యాన వనముల గురించి వివరించారు. ధ్యాన వనంలోని 27 అడుగుల శ్రీలంక అవకన బుద్ధుని విగ్రహాన్ని , స్థూపా వనంలోని శ్రీలంక అనురాధపూర్ లోని స్తూప నమూనాని చూసి శ్రీలంక దేశ కళాకారులు పులకించిపోయారని ఆయన తెలిపారు . బౌద్ధ వారసత్వ సంపదను 2700 సంవత్సరాల క్రితం నాటి బౌద్ధ శిల్ప సంపదను కనులకు కట్టినట్లుగా నాగార్జునసాగర్ బుద్ధ వనం లో నిర్మించిన తెలంగాణ ప్రభుత్వాన్ని, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లెపల్లి లక్ష్మయ్య ను వారు అభినందించినట్లుగా తెలిపారు. వీరితోపాటు బుద్ధవనం డిజైన్ ఇన్చార్జ్ శ్యాంసుందర్రావు తదితరులు ఉన్నారు.

## సీఎం కే సీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన ఎంపీపీ పోగుల శ్రీ విద్యా రాజు

**మాడుగులపల్లి**
**ఆగస్టు 21 ( మనం న్యూస్ ):**
మాడుగుల పల్లి మండల ఎంపీపీ పోకల శ్రీవిద్యరాజు సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మా మాడుగులపల్లి మండల 3 నియోజక వర్గాల ఎమ్మెల్యేలు శ్రీ నల్లమోతు భాస్కరరావు, కంచర్ల భూపాల్ రెడ్డి,నోముల భగత్ మళ్లీ బి ఆర్ యస్ టికెట్లు ఇచ్చి మాట నిలబెట్టుకున్న మా ముఖ్యమంత్రి కేసీఆర్ కు ధన్యవాదములు మా మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరము మా ఎమ్మెల్యే గెలుపు కోసం కష్టపడి పనిచేస్తామని మరొకసారి మా ఎమ్మెల్యేలను గెలిపించుకునే బాధ్యత మాపై ఉన్నది కాబట్టి అందరం సమిష్టిగా కలిసి పనిచేసి ఎమ్మెల్యే లను గెలిపించుకునీ అభివృద్ధి నీ కొనసాగించాలని కార్యకర్తలకు సూచించారు.

## యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న చిన్న జీయర్ స్వామి

**– రెండు కిలోల బంగారాన్ని అందజేసిన మై హోమ్ గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు.**





**యాదగిరిగుట్ట, ఆగస్టు 22 (మనం న్యూస్):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారిని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి దర్శించుకున్నారు. చిన్న జీయర్ స్వామి వెంట మై హోమ్స్ గ్రూప్ అధినేత యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకున్నారు. శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి ఆలయ ఈవో ఆలయ ప్రధాన అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. శ్రీ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి,శ్రీశ్రీశ్రీ త్రిదండి దేవనాథ జీయర్ స్వామి కి ఆలయ అర్చకులు, ఈవో గీత స్వామి వారి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం మైహెూం గ్రూప్ అధినేత జూపల్లి రామేశ్వరరావు మై హెూం ఇండస్ట్రీస్ తరఫున రెండు కేజీల బంగారంమై హెూమ్ కన్స్ట్రక్షన్స్ తరఫున మూడు కేజీల బంగారంను ఆలయ ఈవో గీత కు అందజేశారు....శ్రీ శ్రీ శ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి బాలాలయం యొక్క ప్రదేశంలో కళ్యాణమండపం, సంగీత్ భవనం నిర్మాణమునకై సూచించిచారు. చిన్న జీయర్ స్వామి సూచనను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఈవో గీత తెలిపారు. చిన్న జీయర్ స్వామి ఆలయ తిరువీధులలో తిరిగి ఆలయ విశేషాలను తెలుసుకున్నారు.

# సిఎం కేసీఆర్ కు ధన్యవాదాలు తెలిపిన ఆత్మకూర్ ఎం మండల శాఖ



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 21 (మనం న్యూస్):**ఆలేరు సిట్టింగ్ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ శ్రీమతి శ్రీ గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి మూడోసారి టికెట్ ప్రకటించినందుకు పార్టీ అధినేత ముఖ్యమంత్రి కేసీఆర్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ ఆత్మకూరు ఎం మండల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, శ్రేణులు మాట్లాడుతూ ముచ్చటగా మూడవసారి సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిపించి అసెంబ్లీకి పంపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల శ్రేణులు గ్రామ శాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుండ్రపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగ గణేష్



**చండూర్ – ఆగస్టు 21( మనం న్యూస్ ) :** నల్గొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ ఆదేశానుసారం చండూరు మండల్ గుండ్రపల్లి గ్రామ శాఖ ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ గ్రామముక్యులు సీనియర్ కార్యకర్తలు పాల్గొని గ్రామ శాఖ నూతన అధ్యక్షునిగా కురుపాటి గణేష్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. గ్రామ శాఖ ఉపాధ్యక్షుడిగా కురుపాటి శ్రీను, పోలోజు శ్రీహరి, ప్రధాన కార్యదర్శి కాసాల పాండురంగారెడ్డి, కార్యదర్శి పట్ల వెంకన్న, కోశాధికారి వందనపు నరేందర్, గౌరవ అధ్యక్షులు ఎలవర్తి శ్రీను మరియు గ్రామ కార్యవర్గ సభ్యులు పాల్గొనడం జరిగింది. పిట్ట వెంకటరమణారెడ్డి, కట్కూరి వెంకట్ రెడ్డి, కట్కూరి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు. నా నియామకానికి సహకరించిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ నాయక్ గారికి ధన్యవాదాలు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా మునుగోడు గడ్డమీద ఎగరవేయుటకు నా వంతు పార్టీకి కృషి చేస్తానని తెలియజేస్తున్నాను.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే రవీంద్ర కుమార్.



**చింతపల్లి,ఆగస్టు 21 (మనం న్యూస్):** ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పనిచేస్తున్నామని దేవరకొండ ఎమ్మెల్యే కుమార్ అన్నారు. నల్గొండ జిల్లా చింతపల్లి మండలం గోడకొండ్ల గ్రామంలో రూ. సీడిసి నిధుల 10 లక్షలతో గౌడ సంఘం భవన నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం సీఎం కేసీఆర్ ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకటరెడ్డి , నలగొండ జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ స్టాండింగ్ కమిటీ చైర్మన్ కంకణాల ప్రవీణ, గోడకొండ్ల గ్రామ సర్పంచ్ కొండూరు శ్రీదేవి శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు కుంభం శ్వేత శ్రీశైలం గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు కృష్ణ, నాయకులు మాస భాస్కర్, బాధపల్లి పులి రాజ్ గౌడ్, నిరంజన్ గౌడ్, లాలూ గౌడ్, జమ్ముల జంగయ్య, గడ్డం శేఖర్ గౌడ్, పోలేపల్లి నరేష్, దేవస్థాన కమిటీ చైర్మన్లు కాశగోని యాదయ్య, మల్లోజు జగన్ చారి, బొడ్డు మధు, అండే కార్ హరి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టిన ఎం నరేందర్



**మునుగోడు ఆగష్టు 21(మనం న్యూస్):** మండల కేంద్రంలోని తహశీల్దార్ వారి కార్యాలయంలో నూతనంగా తహశీల్దార్ గా యం నరేందర్ పదవి బాధ్యతలు చేపట్టాడు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని అన్నాడు ఈ కార్యక్రమంలో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలి

**– అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డి**

**భువనగిరి, ఆగస్టు 21 (మనం న్యూస్):** సోమవారం నాడు జిల్లా కలెక్టరేటు సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టరు జి.వీరారెడ్డి, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు భాస్కరరావు ప్రజల నుండి 23 ఫిర్యాదులను స్వీకరించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించేలా జిల్లా అధికారులు చర్యలు తీసుకోవాలని వారు ఆదేశించారు. ఇందులో రెవెన్యూ శాఖ 20, గిరిజన సంక్షేమం, ఎస్సీ కార్పొరేషన్, విద్యాశాఖ ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి పద్మజారాణి, కలెక్టరేట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరాజు, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



# గ్రీవెన్స్‌డే దరఖాస్తులను పరిష్కరించాలి

**జెడ్పీ సిఇఓ వివి అప్పారావు**

**ఖమ్మం, ఆగస్టు 21(మనం బ్యూరో) :** గ్రీవెన్స్ డేలో సమర్పించిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర వ్వహణాధికారి వి.వి.అప్పారావు అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అర్జీదారుల నుండి వినతులను స్వీకరించి సంబంధిత శాఖల అధికారులకు తగు చర్య నిమిత్తం ఎండార్స్ చేశారు. మధిర మండలం మాటూరు గ్రామంకు చెందిన వేల్పుల రాహేలు తనకు కాలు విరిగి ఏమి పనిచేయలేని పరిస్థితిలో ఉన్నానని, ప్రయివేటు ఆసుపత్రలకు వెలితే శస్త్ర చికిత్స చేయాలని లక్షలు ఖర్చు అవుతుందని అన్నారు. శస్త్ర చికిత్స చేయించి ఆదుకోగలరని సమర్పించిన దరఖాస్తును జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్కు తగు చర్య నిమిత్తం సూచించారు. ఖమ్మం నగరం రమణ గుట్ట ప్రాంతంకు చెందిన పి.మంగమ్మ తాను గత 30 సంవత్సరాలుగా ఫైలేరియా (బోధకాలు) వ్యాధితో బాదపడుతున్నాని తనకు గత మూడు సంవత్సరాలుగా వచ్చే బోధకాలు వ్యాధిగ్రస్తులకు ఇచ్చే పింఛను వచ్చేదని అట్టి పింఛను నిలుపుదల చేసినారని, పింఛను పునరుద్ధరించి తనకు న్యాయం చేయగలరని సమర్పించిన దరఖాస్తును తగు చర్యకై జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారికి సూచించారు. ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెంకు చెందిన కలకంటి వీరవసంతరావు ఎర్రుపాలెం ప్రాథమిక పాఠశాలలో ''మన ఊరు మన బడి'' కార్యక్రమంలో అభివృద్ధి పనులు చేపట్టినారు. కలెక్టరేట్ కార్యాలయపు పరిపాలన అధికారి అరుణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ''గ్రీవెన్స్ డే''లో పాల్గొన్నారు.

# అండాలకు ఆర్థిక సహాయం అందజేత



**ఆత్మకూర్(ఎం), ఆగస్టు 21 (మనం న్యూస్):** ఆత్మకూరు మండలంలోని తుక్కాపురం గ్రామంలో కానుగంటి అండాలు కుమారుడైన కానుగాంటి మహేష్ వయసు 27 సంవత్సరాలు బ్రతుకుదెరువు కోసం కర్నూలు లో ఎలక్ట్రీషియన్ గా పని చేస్తూ ప్రమాదవశాత్తు 5 అంతస్థుల బిల్డింగ్ మీది నుండి కింద పడి అక్కడికక్కడే మృతి చెందారు. రెండు కిడ్నీలు పాడై అనారోగ్యం పాలై మంచానికే పరిమితం అయిన అండాలు తన కుటుంబ పోషణను, బాగోగులు చూసుకునే తన ఒక్కగానొక్క కొడుకు అకాల మరణంతో తను అనాధయ్యానని, తన బాగోగులు చూసుకునేవారు ఎవరని అండాలు కన్నీటి పర్యంతం అయ్యారు. ఇలాంటి పరిస్థితుల్లో అండాలు దీన స్థితిని అర్థం చేసుకుని, చలించి గ్రామ ఉప సర్పంచ్ మారూపాక అంజయ్య 5000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. భవిష్యత్తు లో తనవంతు ఎలాంటి సహాయం అయినా చేస్తానని అంజయ్య అండాలుని ఓదారుస్తూ హామీ ఇచ్చారు.

# ప్రైవేట్ ట్రావెల్ బస్సు బైకును ఢీ కొట్టడంతో ఇద్దరుమృతి..

**ఒకరి పరిస్థితి విషమం**
**– టైరు పగలటంతో డివైడర్ను దాటి పొలంలోకి దూసుకెళ్లిన బస్సు**
**– మృతి చెందిన ఇద్దరు ఇతర రాష్ట్రానికి చెందిన వలస కార్మికులు**
**– స్వల్ప గాయాలతో బయటపడ్డ బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు**





**వేములపల్లి ఆగస్టు 21( మనం న్యూస్):** ప్రైవేట్ ట్రావెల్ బస్సు టైర్ భరస్ట్ అయి రోడ్డు డివైడర్ దాటి అవతలి వైపు వెళ్తున్న ద్విచక్ర వాహనాన్ని ఢీకొనగా బైక్ పై ప్రయాణిస్తున్న ముగ్గురు వలస కార్మికులలో ఇద్దరు మృతి చెందిన సంఘటన వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం స్టేజి సమీపంలోని అద్దంకి నార్కట్పల్లి రహదారిపై సోమవారం ఉదయం చోటు చేసుకుంది. బస్సులోని ప్రయాణికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వనపర్తి జిల్లా మండలం తూముకుంట తండాకు చెందిన రస్లావత్ మంగ్య(40) ప్రైవేట్ వెంచర్లో రోడ్లు, డ్రైనేజీ వర్కులు చేయిస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. కాగా మంగ్య సంవత్సర కాలంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వెనుక ప్రాంతంలో పూరి గుడిసె వేసుకొని జీవిస్తున్నారు. మంగ్యా మిర్యాలగూడ మండలం కిష్టాపురం సమీపంలో ఒక వెంచర్ లో పని ఒప్పుకొని సోమవారం ఉదయం చత్తీస్ ఘడ్కు చెందిన రాదేశ రాత్రే(38) మరో కార్మికుడు గణపతిని తన ద్విచక్ర వాహనంపై ఎక్కించుకొని నల్గొండ నుంచి మిర్యాలగూడ మండలం కిష్టాపురం కు బయలుదేరారు. ముగ్గురు ద్విచక్ర వాహనంపై వేములపల్లి మండలం అన్నపరెడ్డిగూడెం స్టేజి సమీపంలోకి రాగా అదే సమయంలో చెన్నై నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ ట్రావెల్ బస్సు టైర్ పగిలి ఒక్కసారిగా అదుపుతప్పి రోడ్డు డివైడర్ దాటి మంగ్యా ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లింది. ఈ సంఘటనలో రాత్లావత్ మంగ్య, రాదేశ రాత్రేలు అక్కడికక్కడే మృతి చెందగా మరో కార్మికుడు గణపతికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ దుర్ఘటనలో బస్సులోని పలువురు ప్రయాణికులు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. గమనించిన స్థానికులు బస్సులోని ప్రయాణికులను రోడ్డుపైకి తీసుకొచ్చి గాయపడిన వారిని 108 ఇతర వాహనాల్లో మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు రూరల్ సీఐ సత్యనారాయణ వేములపల్లి ఎస్సై దాచేపల్లి విజయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని బస్సులోని ప్రయాణికులను పలు వాహనాలలో వారి స్వస్థలాలకు పంపించగా గాయపడిన వారిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన గణపతి పరిస్థితి విషమంగా ఉండడంతో వైద్యుల సూచన మేరకు నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మృతదేహాలకు పంచనామా నిర్వహించిన పోలీసులు పోస్టుమార్టం నిమిత్తం మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పోస్టుమార్టం అనంతరం మృతదేహాలను వారి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

# సెప్టెంబర్ 10న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియం గ్రౌండ్లో ఏర్పాటు చేసే బీసీల సింహగర్జన విజయవంతం చేయాలి

**– చింతకింది స్వామి కుమార్ గౌడ్**

**కులానికో సీటు బీసీలకే ఓటు మేమెంతో మాకంత బీసీల సింహ గర్జన విజయవంతం చేయాలి**



**నల్గొండ– ఆగస్టు 21( మనం న్యూస్ ):** సెప్టెంబర్ 10న హైదరాబాద్ సరూర్నగర్ స్టేడియంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు డాక్టర్ జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించే బీసీల సింహగర్జన విజయవంతం చేయాలని, బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు చింతకింది స్వామి కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు, సోమవారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్లో సింహం గర్జన వాల్ పోస్టర్ను విడుదల చేశారు, ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ రాబోయే శాసనసభ స్థానిక సంస్థలలో బీసీల వాటా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు 50 శాతం రిజర్వేషన్లు జనాభా ధమాశా ప్రకారం కల్పించి అత్యధిక స్థానాలలో అవకాశం ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీలు రాజకీయ పార్టీలకు అతీతంగా మన వాటా కోసం ప్రభుత్వంపై కొట్లాడాల్సిన సందర్భం ఉందని అన్నారు, బీసీలను ఓటు బ్యాంకు రాజకీయాలు గానే వాడుకుంటున్నారని మండిపడ్డారు, సామాజిక న్యాయం సబ్బండ కులాల రాజ్యాధికారం దక్కాలంటే బహుజన రాజ్యం రావాలని కోరారు. జాజుల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీసీలంతా ఏకమై కదం తొక్కాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగదీష్ గౌడ్, కారింగ్ నాగరాజు, చిన్నగాని నాగరాజు, స్వామి పాల్గొన్నారు

# శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధర్యంలో చీరలు, న్యాప్కిన్స్ పంపిణీ :

**– సిరిప్రగడ శ్రీనివాస శర్మ**



**నల్గొండ– ఆగస్టు 21 (మనం న్యూస్ ) :** శ్రీ భక్తాంజనేయ స్వామి సేవా సంస్థ ఆధ్వర్యంలో దుప్పలపల్లి రోడ్, శాంతినగర్ కాలనీ మహిళ, వృద్ధులకు చీరలు, న్యాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగిందని సంస్థ వ్యవస్థాపకులు సిరిప్రగడ శ్రీనివాస శర్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేయడం హర్షించదగ్గ విషయమని సేవా సంస్థ వారికి మహిళలు ధన్యవాదాలు తెలిపారు. సేవా సంస్థ తరపున ఇంకా అనేక కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరారు. వ్యవస్థాపక అధ్యక్షుడు సిరిప్రగడ శ్రీనివాసశర్మ మాట్లాడుతూ మహిళలకు శ్రావణమాసం ప్రత్యేకత అయినందున మహిళలకు చీరలు, న్యాప్కిన్స్ పంపిణీ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీభక్తాంజనేయ సేవా సంస్థ ముఖ్య సలహాదారు రుద్రాక్షి నరసింహ, కోశాధికారి వసంత మరియు పానగంటి గణేష్, కొక్కు కృష్ణ, సేవా సంస్థ ప్రధాన కార్యదర్శి గాదె కిరణ్ కుమార్, కమిటీ సభ్యులు పులిజాల వెంకటేశ్వర్రావు, పులిజాల నాగశ్రీ, పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల అందజేత



**ఆత్మకూరు(ఎం):** పల్లేపహడ్ గ్రామంలో సీఎం రిలీఫ్ ఫండ్15 వేల రూపాయల చెక్కును ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి సహకారం తో బీసు లక్ష్మికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, మరియు జిల్లా నాయకులు కోరే బిక్షపతి, మార్కెట్ డైరెక్టర్ గడ్డం దశరథ, గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్, మాజీ ఎంపీటీసీ పరుషరములు, మండల ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, వార్డ్ మెంబర్లు గజ్జెల్లి పరశురాములు, మిర్యాల బీరయ్య, సుధాకర్ మిరియాలు బిరయ్య, వెంకటరెడ్డి, వెంకయ్య, అంజయ్య, కృష్ణమూర్తి, నర్సయ్య, శ్రీను , ముత్తయ్య, పరుషారములు, మదా సత్తయ్య రఫిక్, శ్రీనివాస్, శంకరయ్య , సురేష్, అశోక్, మల్లేష్, సందీప్, ప్రవీణ్ రామచంద్ర ,దయాకర్, నరేష్, దశరథ, యాదగిరి, జని, మల్లయ్య ,గజ్జెల్లి నగేష్, రాములు శ్రీరాములు, కోతపెల్లి రాములు, బిసు బాబుల ఆధ్వర్యంలో చెక్కును అందజేయడం జరిగింది.